నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 4 | సంచిక: 340 | గురువారం, 07 మే 2026 | పేజీలు - 8 | వెల : 3/-




డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్, రేవంత్ ఎక్కడికిపోయారు

రైతన్నలకు భరోసా ఏదీ

కౌలు రైతులకు ₹14వేలు వస్తున్నాయా?

దుక్కి దున్నే రైతులను దారుణంగా వంచించారు

కాంగ్రెస్‌ది మెగా రైతుమేళా కాదు..దగా మేళా

మక్కలు కొనకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుంది

హనుమకొండ రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ 2

వరంగల్ వేదికగా జరిగిన రైతు సంగ్రామ సదస్సులో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. వరంగల్ జిల్లా కాకతీయ పౌరుషాల గడ్డ అని కొనియాడిన కేటీఆర్, ఇక్కడి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. నాలుగేళ్ల క్రితం వరంగల్‌లో కాంగ్రెస్ ప్రకటించిన 'రైతు డిక్లరేషన్' ఒక నయవంచన అని, అది కేవలం ఓట్ల కోసమే చేసిన 'కొంగజపం' అని ఆయన మండిపడ్డారు. డిక్లరేషన్‌లో ఇచ్చిన 34 హామీలను గాలికొదిలేశారని, వంద రోజుల్లోనే నెరవేరుస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా అతీగతీ లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓట్లు వేసిన రైతులు నేడు అరిగోస పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



# దండం కాదు.. పిండం పెట్టండి!

కాంగ్రెస్ పార్టీవన్నీ బోగస్ హామీలు

## అకాల వర్షాలకు నలుగురు రైతులు మృతి

- ఇవి ప్రభుత్వ హత్యలేనని కేటీఆర్ ఫైర్
- ఒక్కో రైతుకు ₹25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ 3
- కొనుగోలు కేంద్రాల వద్ద ఏడుగురు అన్నదాతల కన్నుమూత
- ఇప్పటికైన రైతులను ఆదుకోవాలని సీఎం రేవంత్‌కు హితవు



# ఢిల్లీకి సీఎం రేవంత్

- మెట్రో ఫేజ్-2 అనుమతుల కోసం వినతి 3
- నేటి సాయంత్రం కేంద్రమంత్రి ఖట్టర్‌తో భేటీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.. హైదరాబాద్ . మెట్రో ఫేజ్ 2 అనుమతుల కోసం ఢిల్లీకి వెళ్లిన సీఎం సాయంత్రం 4 గంటలకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో భేటీ కానున్నారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 అనుమతులు, మెట్రో ఫేజ్ 1ను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్న అంశాన్ని కేంద్రమంత్రికి వివరించనున్నారు. మెట్రో ఫేజ్ 2కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్–2 విస్తరణకు సంబంధించిన డీపీఆర్‌ను ఇప్పటికే కేంద్రానికి సమర్పించింది.

# వరి గడ్డితో బయోగ్యాస్ ఉత్పత్తి

**గంభీరావుపేట:వాస్తవ తెలంగాణ** వరి గడ్డితో బయోగ్యాస్ ఉత్పత్తి చేయొచ్చునని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. పంట వ్యర్థాలు, గడ్డిని కాల్చడం వల్ల భూమితోపాటు ప్రకృతి కలుషితం అవుతుం దన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని పంతులుతోటలో బయో టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్, మాజీ ఎమ్మెల్యే పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం పంతులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కాంప్రెస్ట్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు మంత్రులతో కలిసి భట్టి విక్రమార్క మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం సమావేశంలో రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రాష్టంలో ఒక ప్రధాన సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని కోరారు. ప్రాణహిత- చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలన్నారు. రైతులకు ఆదాయం సమకూర్చే విధంగా బయోగ్యాస్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఆధునిక సాగు పద్ధతులతో వ్యవసాయం పండుగలా మారుతుందన్నారు. ఎండిపోయిన వ్యర్థాలను కాల్చడం మూలంగా పర్యావరణానికి హాని కలిగే ప్రమాదం ఉందని వివరించారు. మనం సమాజానికి ఏ రకంగా ఆహారాన్ని అందిస్తున్నామో అదే రకంగా ఎక్కువ కాలం కాలుష్యం లేని ప్రకృతిని అందించాలని సూచించారు. పంట మార్పిడి ద్వారా రైతులు అధిక లాభాలు పొందొచ్చని, ప్రభుత్వం కూడా సహకార అందిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్పీ ప్రకటించి, రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లు చేశాక.. కేంద్రం కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. ఎంఎస్పీ ప్రకారం పంటలు కొనుగోళ్లు చేయడంలో కేంద్రం వెనుకడుగు వేయడం సరికాదన్నారు. అది రైతులను మోసం చేయడమే అవుతుందన్నారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో పరిశ్రమలు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఉపాధి కల్పించాలనే లక్ష్యంతోనే బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. మారుతున్న ప్రపంచం పరిస్థితులకు అనుగుణంగా గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని, రేపో మాపో పెట్రోల్ ధరలు కూడా పెరగొచ్చన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బయోగ్యాస్ ప్లాంట్ ద్వారా ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పెట్రోల్, డీజిల్ కొరతను అధిగమించడానికి గ్యాస్, సీఎన్జీ, ఎలక్ట్రిక్ లాంటివి ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు.



# రేపు ప్రమాణస్వీకారం.. గవర్నర్‌ను కలిసిన విజయ్



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** :తమిళనాడు రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను టీవీకే అధినేత విజయ్ కలిశారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం తగినంత బలముందని, తమకు అవకాశం ఇవ్వాలని తన పార్టీ అనుచరులతో కలిసి లోక్‌భవన్‌లో గవర్నర్‌కు వినతి పత్రం అందజేశారు. మరోవైపు రేపు విజయ్ సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈక్రమంలోనే చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో విజయ్ ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరుకానున్నారు. సోమవారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో టీవీకే 107 స్థానాలు కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. మ్యాజిక్ ఫిగర్‌కు 10 సీట్ల దూరంలో ఉన్నది. పలు పార్టీల మద్దతు కోసం టీవీకే ప్రయత్నాలు చేస్తోంది.

# ధాన్యం మొత్తం కొనే వరకు వెంటబడుతాం

## వెంటనే పంటల కొనుగోళ్లు చేపట్టకపోతే ఆందోళనలు: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### వ్యవసాయ మార్కెట్, కొనుగోలు కేంద్రం పరిశీలన

**నర్సంపేట:వాస్తవ తెలంగాణ** ధాన్యం ఆఖరి గింజ కొనే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌ను, పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలం ఊకల్ సొసైటీలోని మక్కల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. నెల రోజులుగా మక్కలను తీసుకొచ్చి మార్కెట్లో పడిగాపు కాస్తున్నామని రైతులు కేటీఆర్‌కు చెప్పారు. మార్కెట్లో పంట కొనుగోలు తీరుపై కేటీఆర్ ఆరా తీశారు. అనంతరం కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేయడంలో విఫలమైందన్నారు. నాడు కేసీఆర్




ప్రభుత్వం 27వేల కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను ఎప్పటికప్పుడూ కాంటా వేసి రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. ధాన్యం కొనుగోలు కూడా రికార్డ్ స్థాయిలో నాడు సివిల్ సప్లై ద్వారా కొనుగోలు చేశామన్నారు. నేడు రైతులు కష్టపడి పండించిన మక్కలు ఎక్కడికక్కడా కల్లాల్లోనే ఉన్నాయని తెలిపారు. దీనికి దిగుబడికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేకపో వడమే కారణమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి రియల్ఎస్టేట్ మీద ఉన్న ధ్యాస పాలనపై లేకుండా పోయిందని విమర్శించారు. అకాల వర్షాల నేపథ్యంలో మొక్కజొన్న, ధాన్యం పండించిన రైతులు తీవ్ర భయాందోళనలతో ఉన్నారని అన్నారు. అలాగే, దళారులతో కుమ్మక్కై కొనుగోళ్లు ఆలస్యం చేస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే ధాన్యం, శనగలు, మొక్కజొన్న తదితర పంటల కొనుగోళ్లు ప్రారంభించకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో జరిగిన రూ.లక్ష కోట్లకుపైగా కుంభకోణంపై ఆధారాలతో సహా సీబీఐ, ఈడీ దర్యాప్తు సంస్థలకు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిందని అన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించకుండా ఎందుకు వెనుకడుగు వేస్తోందని ప్రశ్నించారు.

# కేటీఆర్ తీరు మార్చుకోకుంటే తగిన బుద్ధి చెప్తాం

## అంతర్రాష్ట్ర దొంగలతో సీఎంకు లింకు పెడతావా..? : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**కరీంనగర్:వాస్తవ తెలంగాణ** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తన నోరు అదుపులో పెట్టుకోవాలని, లేదంటే తగిన బుద్ధి చెబుతామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు. కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ షాపులో జరిగిన కాల్పుల ఘటనలో గాయపడిన బాధితులను మంగళవారం ఆయన పరామర్శించారు. అనంతరం కరీంనగర్ పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్ కాల్పుల ఘటన దురదృష్టకరమని, అంతర్రాష్ట్ర దొంగల ముఠా పక్కా స్కెచ్‌తో ఈ దోపిడీకి పాల్పడిందని అన్నారు. నిందితులను పట్టుకునేందుకు 15 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, ఇతర రాష్ట్రాల పోలీసుల సహకారం కూడా తీసుకుంటున్నామని వివరించారు. బాధితులకు పరామర్శ పేరుతో వచ్చిన కేటీఆర్.. అంతర్రాష్ట్ర దొంగలను రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రితో పోల్చడం విడ్డూరంగా ఉందన్నారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ హయాంలో జరిగిన దోపిడీలు, హత్యలకు నాటి సీఎం కేసీఆర్ బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. జ్యువెల్లరీ షాపు కాల్పుల బాధితులను కాంగ్రెస్ నేతలు పరామర్శించలేదని కేటీఆర్ అనడం అబద్ధమని, ఘటన జరిగిన రోజే సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వెలిచాల రాజేందర్‌రావు తదితరులు పరామర్శించారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజరుకి దమ్ముంటే కాళేశ్వరం అవినీతిపై సీబీఐతో కేసీఆర్, కేటీఆర్‌కు నోటీసులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వెలిచాల రాజేందర్‌రావు తదితరులు ఉన్నారు.






# దండం కాదు.. పిండం పెట్టండి!

## కాంగ్రెస్ పార్టీవన్నీ బోగస్ హామీలు

- డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్, రేవంత్ ఎక్కడిపోయారు
- రైతన్నలకు భరోసా ఏదీ
- కౌలు రైతులకు ₹14వేలు వస్తున్నాయా?
- దుక్కి దున్నే రైతులను దారుణంగా వంచించారు
- కాంగ్రెస్‌ది మెగా రైతుమేళా కాదు.. దగా మేళా
- మక్కలు కొనకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి ముక్కలువుతుంది
- హనుమకొండ రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్

**వాస్తవ తెలంగాణ** రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. హనుమకొండలో బుధవారం నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని సూచించారు. రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందా అని అడిగారు. రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. అన్ని పంటలు బోనస్ ఇచ్చి కొంటామన్నారని గుర్తుచేశారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.14వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంటబీమా పథకం ఎక్కడకు పోయిందని అడిగారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఎప్పుడిస్తారన్నారు.

### రైతన్నలను వంచించారు..

దుక్కి దున్నే రైతులను దారుణంగా వంచించారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌ది మెగా రైతు మేళా కాదు.. దగా రైతు మేళా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అని సెటైర్ వేశారు. చెడ్డీ గ్యాంగ్ కంటే డేంజర్ కాంగ్రెస్ నాయకులు అని విమర్శించారు. డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో క్రమం తప్పకుండా రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయంలో రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని 12 రాష్ట్రాలు కాపీ కొట్టాయని తెలిపారు. గతంలో రైతులు పెట్టుబడి కోసం అప్పుల పాలయ్యే వారని గుర్తుచేశారు. రైతులకు 11 విడతలుగా రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక రైతు బంధు సమయానికి ఇవ్వడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం ఒక్కసారే రైతు భరోసా ఇచ్చారని అన్నారు.



### గల్లాపట్టి నిలదీయాల్సిందే..

డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని కేటీఆర్ అన్నారు. రైతన్నలు కాళ్లు పట్టుడు బంద్ చేసి.. కాంగ్రెస్ వాళ్ల కాలర్ పట్టాలని సూచించారు. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి.. అట్లయితేనే రైతులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. మక్కలు కొనకపోతే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుందని వార్నింగ్ ఇచ్చారు.

మెట్రో ఫేజ్ - 2 అనుమతుల కోసం

# ఢిల్లీకి పయనమైన రేవంత్ రెడ్డి

- నేటి సాయంత్రం కేంద్రమంత్రి ఖట్టర్ తో భేటి



**వాస్తవ తెలంగాణ** ముఖ్యమంత్రి రేవంత్ రెడి బుధవారం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.. హైదరాబాద్. మెట్రో ఫేజ్ 2 అనుమతుల కోసం ఢిల్లీకి వెళ్లిన సీఎం సాయంత్రం 4గంటలకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో భేటీకానున్నారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 అనుమతులు, మెట్రో ఫేజ్ 1ను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్న అంశాన్ని కేంద్రమంత్రికి వివరించనున్నారు. మెట్రో ఫేజ్ 2కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు సంబంధించిన డీపీఆర్‌ను ఇప్పటికే కేంద్రానికి సమర్పించింది. ఫేజ్-2లో మొత్తం 7 కారిడార్లు ప్రతిపాదించారు. మొత్తం 122.9 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయి. ఫేజ్-2లో మొత్తం 86 స్టేషన్లు నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.38,595 కోట్లు. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 నెట్‌వర్క్ 69.2 కిలోమీటర్లు. ఫేజ్-2పూర్తయితే హైదరాబాద్ మెట్రో మొత్తం నెట్‌వర్క్ 191.9 కిలోమీటర్లకు పెరుగుతుంది. హైదరాబాద్ నగర విస్తరణ, పెరుగుతున్న ట్రాఫిక్, ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫేజ్-2 విస్తరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుంది. ఇదే విషయాన్ని కేంద్ర మంత్రికి రేవంత్ వివరించనున్నారు.

# అకాల వర్షం .. తడిసిన ధాన్యం

- ఆందోళనలో రైతాంగం



**వాస్తవ తెలంగాణ** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంగళవారం రాత్రి ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన అకాల వర్షం రైతులను తీవ్రంగా దెబ్బతీసింది. కోతల అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన వడ్లు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. గణపురం మండలం, భూపాలపల్లి మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి, మొరంచపల్లి గ్రామాల్లో ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పినా, క్రింది నుంచి నీరు చేరడంతో పూర్తిగా తడిసిపోయింది. దీంతో రైతులు కన్నీరు మున్నీరయ్యారు. జిల్లాలో నమోదైన వర్షపాతం పరిస్థితిని మరింత స్పష్టం చేస్తోంది. అత్యధికంగా మల్హర్‌రావు మండలంలో 58.6మి.మీ. వర్షం కురవగా, మహాదేవ్‌పూర్ (42.8), పలిమెల (32.8), భూపాలపల్లి (27.4), మహాముత్తారం (26.2) ప్రాంతాల్లో మోస్తరు వర్షం పడింది. కాటారం (18.4), ఘన్‌పూర్ (15.2)లో స్వల్ప వర్షపాతం నమోదైంది. ఈ నేపథ్యంలో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు తక్షణ చర్యలు తీసు

# పెంచిన గ్యాస్ సిలిండర్ ల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ నిరసన



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో కమర్షియల్ మరియు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లపై పై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని ఈరోజు సిపి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం.తాజద్దీన్ మాట్లాడుతూ కేంద్రం తన ఇష్టానుసారంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లపై భారీగా ధరలు పెంచి మధ్యతరగతి ప్రజానీకానిపై భారం మోపింది మోపిన భారాన్ని కేంద్రం ఇప్పటికైనా వెనక్కి తీసుకోవాలని సిపిఐ కేంద్ర ప్రభుత్వన్నీ డిమాండ్. చేస్తుంది అంతర్జాతీయ మార్కెట్లో గ్యాస్ చమలు పెరుగుతే అట్టి భారాన్ని ప్రజలపై రుద్దుతుంద మరో ప్రక్క అంతర్జాతీయ మార్కెట్లో గ్యాస్ చమురు ధరలు తగ్గినప్పుడు ఏమాత్రం తగ్గించదు తమకేమి తెలియనట్టు వ్యవహరిస్తుంది కేంద్రం తమ దొంగ నీతిని ప్రదర్శిస్తూ డబుల్ గేమ్ ఆడుతుంది ప్రజలపై మోపిన భారాలని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ కేంద్రాన్ని డిమాండ్ చేస్తుంది . ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి షఫీ.సాధకలి.ముస్తఫాయాకుబ్ అలీ.పూలమ్మ తస్లిమ్. గోరిబీ.తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

# 48 వ వార్షిక ఉర్సు షరీఫ్ హజ్రత్ సూఫీ షా మహమ్మద్ మారూఫ్ అలీ షా ఖాద్రి ఉత్సవాలు







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఖమర్ హుస్సేన్ ఖాద్రి అలీషా దర్గాలో ప్రారంభమైన 48 వ ఉత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్లు తేదీ 4.5.2026 సోమవారం నుండి తేది 6.5 2026 బుధవారం వరకు అబ్దుల్ వహీద్ హుస్సేన్ ఖాద్రి పీఠాధిపతి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ప్రతి సంవత్సరం జరుగుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు భక్తులు వేలాదిమంది భక్తులు పాల్గొని అంగరంగ వైభవంగా జరుపుకుంటారని అన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

## బాధితురాలికి రూ.2 లక్షల విక్టిమ్ కంపెన్సేషన్ మంజూరు మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు)** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలో 2019 లో మతిస్థిమితం లేని మైనర్ బాలికపై జరిగిన అమానుష లైంగిక దాడి కేసులో ప్రత్యేక పోక్సో కోర్టు వెలువరించిన తీర్పు సమాజానికి గట్టి హెచ్చరికగా నిలిచిందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, తెలిపారు. నిందితుడు అర్కెల నాగేశ్‌కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 2,000 జరిమానా విధించడంతో పాటు, బాధితురాలి మానసిక వేదన, పునరావాసం దృష్ట్యా రూ. 2,00,000 విక్టిమ్ కంపెన్సేషన్ మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఘటనలో మైనర్ బాలికపై జరిగిన దారుణం అత్యంత విషాదకరమని, ఆమె మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో గర్భవతి అయినా విషయాన్ని కూడా గుర్తించలేకపోవడం సమాజాన్ని కలచివేస్తుందని ఎస్పీ అన్నారు. ఆరు నెలల తర్వాత విషయం వెలుగులోకి రావడంతో కేసు నమోదు చేసి, పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రస్తుతం బాధితురాలికి 7 సంవత్సరాల వయస్సు గల కుమారుడు ఉన్నాడని తెలిపారు. దాదాపు ఆరు సంవత్సరాల పాటు సాగిన ఈ కేసులో ప్రజా అభియోగాధికారి బాలయ్య సమర్థంగా వాదనలు వినిపించడం, భరోసా కేంద్రం లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ స్వేత బాధితురాలికి మానసిక ధైర్యం నింపి, ఆమె సాక్ష్యం చెప్పడనికి సిద్ధం చేసి కేసు విజయంలో కీలకమయ్యాయని అన్నారు. కేసు నమోదు చేసిన ఎస్ఐ కె.సుభాష్ , దర్యాప్తు అధికారి డీఎస్పీ కిరణ్, లైజనింగ్ అధికారులు ఎసై విఠల్, కృష్ణ, కోర్టు సీడీఓ నాగరాజు అందరి కృషి అభినందనీయమని ఎస్పీ తెలిపారు. చిన్నారులపై లైంగిక నేరాలను అరికట్టడంలో పోక్సో చట్టం అత్యంత కఠినమైందని, ఇటువంటి నేరాలకు పాల్పడేవారికి తప్పనిసరిగా కఠిన శిక్షలు పడతాయని హెచ్చరించారు. ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. న్యాయం ఆలస్యమైనా తప్పక జరుగుతుందనే సందేశాన్ని ఈ తీర్పు స్పష్టంగా ఇస్తోందని ఎస్పీ పేర్కొన్నారు. బాధితురాలి ధైర్యం, అధికారుల నిబద్ధత, న్యాయవ్యవస్థ కట్టుదిట్టమైన చర్యలు కలిసొచ్చినప్పుడు నేరాలకు తావుండదని అన్నారు. చిన్నారి భవిష్యత్తు కాపాడటం మనందరి బాధ్యత అని పునరుద్ఘాటించారు.

# బ్యాంకుల భద్రతపై అవగాహన సమావేశం

## అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం ఇవ్వాలి: ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని బ్యాంకు మేనేజర్లు, గోల్డ్ లోన్ సంస్థల మేనేజర్లతో కలిసి భద్రతపై అవగాహన సమావేశం నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సీసీటీవీ కెమెరాలు, ఆటోమేటిక్ అలారం సిస్టమ్స్, యాక్సెస్ కంట్రోల్ వంటి ఆధునిక భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, మెటల్ డిటెక్టర్లు అమర్చాలని పేర్కొన్నారు. బ్యాంకుల్లో భద్రతా లోపాలను గుర్తించేందుకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ బృందాలు జిల్లాలోని బ్యాంకులను తనిఖీ చేసి సీసీటీవీ వ్యవస్థలు, అలారం సిస్టమ్స్, భద్రతా సిబ్బంది పనితీరును సమీక్షించనున్నాయని, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని బ్యాంకు యాజమాన్యానికి సూచించారు. బ్యాంకుల వద్ద అర్మ్డ్ గార్డులు, ఏటీఎం కేంద్రాల వద్ద సెక్యూరిటీ గార్డులను తప్పనిసరిగా నియమించుకోవాలని తెలిపారు. పని చేయని సీసీటీవీలను ఎప్పటికప్పుడు బాగు చేయించి, అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు. అలారం సిస్టంను స్థానిక పోలీస్ స్టేషన్‌తో అనుసంధానం చేయాలని, మోషన్ సెన్సార్ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. ఇటీవల జరుగుతున్న దోపిడీ ఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై కూడా ప్రజల్లో అవగాహన పెంపు అవసరమని తెలిపారు. బ్యాంకు అధికారుల పేరుతో ఫోన్ చేసి ఓటీపీలు, వ్యక్తిగత సమాచారం అడిగే మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐ లు సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, బ్యాంక్ మేనేజర్ల్ పాల్గొన్నారు.

## బోయిని వారి పెళ్లివేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా పట్టణంలోని ఎస్ వి ఎస్ గార్డెన్ కన్వెన్షన్ శిల్పారామం నందు నిర్వహించిన బోయిని రాజేశ్వరి రాజు దంపతుల ఏకైక పుత్రిక అంజలి శ్రీకాంత్ ముదిరాజ్ ల వారి వివాహ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి ఆనందాన్ని పంచుకున్నారు. పులిమామిడి రాజుకు వివాహ వేడుక నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు మరియు స్థానికులుపాండు, సుధాకర్, హన్మంతు, నర్సింలు, కృష్ణమూర్తి, పోచయ్య, అశోక్, శంకరయ్య, భూమేష్ మొదలగు వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ.. వివాహం అనేది రెండు కుటుంబాల కలయిక అని, వధూవరులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది.

## ఘనంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు






**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు మరియు నాయకులు సమక్షంలో జన్మ దిన వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, డిసిసి మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి , కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ , టిపిసిసి ప్రొటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్, జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు , జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీ, మాజీ కార్పొరేటర్లు, సర్పంచ్లు, అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు భారీఎత్తున పాల్గొన్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాతిప్రాదికన సంగారెడ్డి జిల్లా లో గల తారా డిగ్రీ కాలేజ్ లో మెగా జాబ్ మేళా

### మెదక్ జిల్లాలో గల గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. జాబ్ మేళా పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్, మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో తేదీ: 08-05-2026 రోజున ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాతిప్రాదికన సంగారెడ్డి జిల్లా లో గల తారా డిగ్రీ కాలేజ్ లో మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుంది. దీనికి సంబందించిన పోస్టర్ను కలెక్టర్ ఆవిష్కరించారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గల ఎంపిడిఓ లు పంచాయత్ సెక్రటరీల ద్వారా గ్రామాలలో చాటింపు చేయించాలని, మెదక్ జిల్లాలో గల గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. satg.telangana.gov.in/ prajapalana 3 వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకొని 08-05-2026 రోజున సంగారెడ్డి జిల్లా లో గల తారా డిగ్రీ కాలేజ్ లో జరిగే మెగా జాబ్ మేళాలో పాల్గొనాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ ఎల్లయ్య , CEO, జిల్లా పరిషత్, యాదయ్య గారు, జిల్లా పంచాయత్ అధికారి, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రమేష్ గంగాల , ఉపాధి కల్పన అధికారి రామరాజు , పరిశ్రమల శాఖ అధికారి ప్రకాశరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎంపిడిఓ లు, తహసీదార్లు పాల్గొన్నారు.

# బాలల హక్కులను కాలరాస్తే ఉపేక్షించం

### రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** బుధవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మెదక్ ,సిద్ధిపేట,సంగారెడ్డి జిల్లాలో బాలకార్మిక వ్యవస్త, బాల్య వివాహాలు,డ్రగ్స్ నియంత్రణ,కిషోర బాలికల ఆరోగ్య అవగాహన ,విద్య అవగాహన, పాఠశాలల్లో డ్రాప్ ఔట్ తగ్గించడం, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు, హాస్టల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనలు, సాధారణ ప్రసవాలు, పోక్సో కేసుల నమోదు వివరాలు, అతి ప్రమాద మైనర్ డ్రైవింగ్ అనే అంశాలపై ఉమ్మడి జిల్లా అధికారులనుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ..బాలలు సురక్షితంగా, ఆరోగ్యంగా, గౌరవప్రదంగా ఎదగడానికి అవసరమైన అన్ని హక్కులను కాపాడటం ప్రభుత్వంతో పాటు సమాజం మొత్తం బాధ్యత అని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్పర్సన్ స్పష్టం చేశారు. బాలల హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరిగినా, ఎలాంటి ఒత్తిడులు ఉన్నా కూడా కమిటీ కఠిన చర్యలు తీసుకుంటుందని ఆమె గట్టిగా హెచ్చరించారు. చిన్నారులు మన సమాజానికి భవిష్యత్తు బలమైన స్థంభాలు. వారి శారీరక, మానసిక, భావోద్వేగ వికాసానికి అనుకూల వాతావరణం కల్పించడం అత్యవసరం.

అయితే ఇటీవల కొంతమంది బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తూ బాలలపై దౌర్జన్యాలు, బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, విద్యా హక్కుల నిర్లక్ష్యం వంటి ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళనకరం అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..జిల్లాలో బాలల రక్షణ యంత్రాంగాన్ని మరింత సమర్ధవంతంగా పనిచేసేలా సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పాఠశాలలు, హాస్టళ్లు, బాలల సంరక్షణ గృహాలు, అనాథాశ్రమాలు వంటి ప్రదేశాల్లో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహిస్తూ, చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని వెల్లడించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతీ ఒక్కరూ బాలల హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు వందనా గౌడ్, చందన, సరిత, అపర్ణ, అగర్వాల్, వచన్ కుమార్ సిద్దిపేట డిఆర్ఓ నాగరాజమ్మ , మెదక్ అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సిద్దిపేట అడిషనల్ ఎస్పీ ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సుదీర్ఘకాలం సేవలందించిన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి:---చర్లపల్లి కాంగ్రెస్ నాయకుల డిమాండ్





**మేడ్చల్ జిల్లా వాస్తవ తెలంగాణ** కాప్ర మండలం కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్న కార్యకర్తలను పార్టీ అధిష్టానం గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని చర్లపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సమావేశం బుధవారం ఈసి నగర్లోని కమిటీ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. తమ అభిప్రాయాలను వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం యాదగిరి మాట్లాడుతూ.. పార్టీపై నమ్మకంతో ఎన్నో ఏళ్లుగా నిరంతరం కృషి చేస్తున్న కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎన్నికలలో పార్టీ తరఫున పోటీ చేసి ఓడిపోయినా, వెనుకడుగు వేయకుండా పార్టీ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నామని తెలిపారు.రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. వారిని సాదరంగా ఆహ్వానిస్తూ ఐకమత్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. అయితే గ్రేటర్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుతో కొత్త డివిజన్లు ఏర్పడిన నేపథ్యంలో ఉమ్మడి చర్లపల్లి డివిజన్లో నూతన కమిటీ ఏర్పాటు సమయంలో సుదీర్ఘ కాలంగా సేవలందించిన సీనియర్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి వారి గత రాజకీయ ప్రస్థానం, సేవలను పరిగణనలోకి తీసుకుని సముచిత స్థానం కల్పించాలని సూచించారు. పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా, రెండు రోజుల క్రితం నూతన కమిటీ ఏర్పాటు కోసం నిర్వహించిన సమావేశంలో కొంతమంది నేరపూరిత వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తూ మాజీ కార్పొరేటర్ ఒంటెద్దు పోకడలను తీవ్రంగా ఖండించారు.బుధవారం జరిగిన సమావేశంలో పాత సీనియర్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారిలోనే ఒకరికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కట్టబెట్టాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.పాత సీనియర్ కార్యకర్తలకే ప్రాధాన్యత ఇవ్వాలని ఏకగ్రీవ తీర్మానం.. నూతన కమిటీలో వారికి కీలక పదవులు ఇవ్వాలని డిమాండ్ ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి గత చరిత్ర ఆధారంగా అవకాశాలు ఇవ్వాలన్న సూచన నేరపూరిత వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ మాజీ కార్పొరేటర్పై తీవ్ర విమర్శలు కాంగ్రెస్ను నమ్ముకుని కష్టపడిన వారికే నాయకత్వం ఇవ్వాలంటూ చర్లపల్లి నాయకుల స్పష్టం ఈ సమావేశంలో సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, శ్రవణ్ కుమార్ గౌడ్, నిరజా రెడ్డి, బాలయ్య గౌడ్, వంశీ, ఆనంద్ రాజు గౌడ్, సర్పరాజ్, ప్రభాకర్ రెడ్డి, మల్లేష్, ప్రేమ్ కుమార్, బిక్షపతి, ముస్తాక్, కె.వి.ఎల్.ఎన్ రావు, లతీఫ్, స్వామి రాజు, దప్పు గణేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


## జేఎన్టీయూ ఫార్మసీ విద్యార్థులకు సరాఫ్పల్లి సర్పంచ్ రామచంద్రారెడ్డి విరాళం


**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి మే 06** చౌటకూర్ మండలం సరాఫ్పల్లి గ్రామ సర్పంచ్ నందికంటి రామచంద్రారెడ్డి జేఎన్టీయూ ఫార్మసీ కళాశాల విద్యార్థులకు విరాళం అందజేశారు. జేఎన్టీయూలోని ఫార్మసీ కళాశాలలో విద్యనభ్యసిసు న్న విద్యార్థులు ఈ నెల 7, 8వ తేదీల్లో మెడోవా-2కే26 ఫెస్ట్ నిర్వహిస్తున్నారు. ఈ ఫెస్ట్ నిర్వహణకు అయ్యే వ్యయం విద్యార్థులే భరించాలి. అయితే, వారు కొంత మేరకు విరాళాలు పోగు చేసుకోవడమే కాకుండా, ఇతర దాతల వద్ద కూడా సేకరిస్తున్నారు. ఫార్మసీ కళాశాల వార్షికోత్సవాల్లో భాగంగా టెక్ ఫెస్ట్, స్పోర్ట్ డే, వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మ ఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ టి.కిషన్కుమారెడ్డి, జేఎన్టీయూ రెక్టార్ విజయ్కుమార్రెడ్డి, రిజిస్ట్రార్ కె.వెం కటేశ్వర్రావులు హాజరవుతున్నారని ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సునీతారెడ్డి తెలిపారు.





# బాచుపల్లిలో అక్రమ నిర్మాణాల జోరు...

**ప్రభుత్వ భూమి 'స్వాహా'.. నిబంధనలకు 'పాతర'!**
**అధికారుల సీజ్ కాగితాలకే పరిమితం.. లోపల యథేచ్ఛగా సాగుతున్న పనులు**
**అనుమతి రెండు అంతస్తులకే.. నిర్మించింది మూడు!**
**పార్కింగ్ స్థలంలో వాణిజ్య సముదాయాలు.. పట్టించుకోని నిజాంపేట్ మున్సిపల్ యంత్రాంగం**





**నిజాంపేట్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** హైదరాబాద్ నగర శివార్లలో భూముల ధరలకు రెక్కలు రావడంతో అక్రమార్కుల కన్ను ప్రభుత్వ భూములపై పడింది. బాచుపల్లి పరిధిలో నిబంధనలను తుంగలో తొక్కి, ఏకంగా ప్రభుత్వ స్థలాన్నే ఆక్రమించి బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. సర్వే నంబర్ 109లో సాగుతున్న ఈ అక్రమ దందాతో స్థానిక ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

**కేసు నమోదైనా తగ్గని జోరు!**

బాచుపల్లి సర్వే నంబర్ 109లోని రెడ్డి అవెన్యూను ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఓ నిర్మాణదారుడు భవన నిర్మాణం చేపడుతున్నాడనే ఫిర్యాదుపై గత జనవరి 30న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భానుచందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదైంది. అనంతరం నిజాంపేట్ టౌన్ ప్లానింగ్ అధికారులు సదరు భవనాన్ని సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తుంటే అధికారుల చర్యలు కేవలం కంటితుడుపు కోసమేనని స్పష్టమవుతోంది.

**అనుమతులు ఒకలా.. నిర్మాణం మరోలా..**

సదరు యజమాని టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి స్టిల్ట్+2 అంతస్తులకు మాత్రమే అనుమతి పొందారు. కానీ, అధికారుల అండదండలతోనో లేక వారి నిర్లక్ష్యంతోనో గానీ, నిబంధనలను అతిక్రమించి మూడో అంతస్తును కూడా నిర్మించేశారు. అంతటితో ఆగకుండా: ప్రభుత్వ భూమిని కబ్జా చేసి భవన విస్తరణ చేపట్టారు. కేవలం పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య సముదాయాలను (షాపులు) ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం భవనం లోపల ఫినిషింగ్ పనులు, రంగులు వేసే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

**సీల్ బయట.. డీల్ లోపల?**

''వేము సీజ్ చేశాం'' అని అధికారులు చెబుతున్నప్పటికీ, భవనం లోపల పనులు మాత్రం ఆగకపోవడం గమనార్హం. బయటకు సీజ్ చేసినట్లు చూపిస్తూ, లోపల పనులు పూర్తి చేసుకోమని నిర్మాణదారులకు అధికారులు అనధికారికంగా 'గ్రీన్ సిగ్నల్' ఇచ్చారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రసీదను వివరణ కోరగా.. తాము వచ్చి నాలుగు నెలలే అయిందని, మూడో అంతస్తును సీజ్ చేశామని, తదుపరి చర్యల కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని మొక్కుబడి సమాధానం ఇచ్చారు.

**సామాన్యులకో న్యాయం.. పెద్దలకో న్యాయమా?**

సామాన్యులు తమ చిన్నపాటి స్థలంలో ఇల్లు కట్టుకుంటే సెట్‌బ్యాక్‌ల పేరుతో జేసీబీలతో విరుచుకుపడే అధికారులు, కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా అవుతుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, ప్రభుత్వ భూమిని కాపాడాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కాప్రా సర్కిల్ లో శానిటేషన్ విభాగం పై ఎంఎంసి కమిషనర్ ఆకస్మిక తనకి..





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీలో భాగంగా కాప్రా సర్కిల్ లో శానిటేషన్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ ఎంటమాలజీ రెవెన్యూ యు పి డి విభాగాల పనులను పరిశీలించారు. అందులో భాగంగా శ్రీనివాస్ నగర్ కాలనీ లో శానిటేషన్ పనులను జీవీపీలు మరియు ఇంటింటి చెత్త సేకరణ పనులను పరిశీలించి ట్రాన్స్ఫార్మర్ల చుట్టుపక్కల ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచవలసిందిగా ఆదేశించారు. శ్రీనివాస్ నగర్ పార్క్ 2 లో గత పది సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ ప్లేయింగ్ ఎక్విప్మెంట్ రిపేరు పనుల విషయమై ఇంజనీరింగ్ విభాగము అధికారులను ఆదేశించారు. అరుణ్ కాలనీ వివాదంలో ఉన్న కమ్యూనిటీ హాల్ సమస్యలు వెంటనే పరిష్కరించి ఇంజనీరింగ్ విభాగం ద్వారా కమ్యూనిటీ హాల్ నిర్మించుటకు టౌన్ ప్లానింగ్ అధికారులను మరియు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రాజరాజేశ్వరి కాలనీ ల్యాండ్ మార్క్ అపార్ట్మెంట్ ముందుగల నాలా డీసిల్టింగ్ పనులను పరిశీలించారు. అనంతరం వంపుగూడ డివిజన్ లక్ష్మి నగర్ మరియు వెస్టర్న్ బ్లిస్ కాలనీలలో దోమలు అభివృద్ధి చెందుటకు అవకాశం ఉన్న బ్రీడింగ్ పాయింట్లను, గుర్తించి నివారణ కై చేపడుతున్న పనులను పరిశీలించారు., వెస్టర్న్ బ్లిస్ కాలనీ అసోసియేషన్ వారితో మాట్లాడి వారి ప్రాంగణంలో నిలుస్తున్న మురికి నీటి నిలువ వలన దోమల నివారణ చర్యలకు సత్వరమే చర్యలు చేపట్టవలసిందిగా అసోసియేషన్ వారికి సూచించారు ఈ కార్యక్రమంలో కాప్రాసర్ కి డిప్యూటీ కమిషనర్ శ్రీహరి అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# దేశం కోసం ధర్మం కోసం బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కావాలి, నరేంద్ర మోదీ రావాలి...మామిడి జంగారెడ్డి నాగారం బిజెపి జి ఎస్.



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్,/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ బీజేపీ కార్యదర్శి మామిడి జంగా రెడ్డి చలో పెరేడ్ గ్రౌండ్ దేశం కోసం, దేశ అభివృద్ధి కోసం. దేశ రక్షణ కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న మన ప్రియతమ నాయకుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసి 8000 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న శుభ సందర్భంగా స్వాగతం పలుకుతూ 10/05/2026 రోజున సాయంత్రం 3:00 గంటలకు జరగబోయే భారీ బహిరంగ సభకు పెద్దఎత్తున హాజరై వారి యట్నక్క అమూల్యమైన సందేశాన్ని విని తరించాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేయాలని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ప్రజలందరు బీజేపీ వైపు చూస్తున్నారని నరేంద్రమోదీ కి విశ్వాసం కల్పించాలని కోరుకుంటున్నాము అని మామిడి జంగారెడ్డి ప్రధాన కార్యదర్శి నాగారం 5వ డివిజన్ తెలిపారు.

# ఐకమత్యమే మహాబలం.... కాలనీ అభివృద్ధిలో అందరూ ఐకమత్యంతో ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ...





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** బుధవారం 125 - గాజుల రామారం డివిజన్ లెనిన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఐకమత్యమే మహాబలమని, కాలనీ అభివృద్ధిలో అందరూ ఐకమత్యంతో ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో ఇప్పటికే లెనిన్ నగర్ లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రానున్న రోజుల్లో కూడా కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు పి. రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్. సాయిలు, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, తారా సింగ్, బోయిని మహేష్, శివ నాయక్, శ్రావణ్, కాలనీ వాసులు జీవి శ్రీనివాస్ యాదవ్, సాంబరాజు, ప్రవీణ్ చారి, శివ నాయక్, భాస్కర్, తౌర్యా నాయక్, ఎష్ట్ర. ప్రసాద్, ఉప్పల రవి,రవీందర్ రెడ్డి, ప్రసాద్, రాధాకృష్ణ,ఆదినారాయణ, గోపి, శ్రీనివాస్ యాదవ్, సత్యం, సాయి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,సురేష్, మహిళా సభ్యులు, దుర్గ, పద్మ, రత్న, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగ ధోని పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ...





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** బుధవారం 129 - సూరారం డివిజన్ నెహ్రూ నగర్ లోని పురాతన శ్రీ నాగదోని పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా నిర్వహించిన భూమి పూజా కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... పోచమ్మ తల్లి దయతో దేవాలయ పునరనిర్మాణం పనులు త్వరతగతిన పూర్తి కావాలి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, దేవాలయ కమిటీ సభ్యులు ఎన్. గండయ్య, ప్రభుదాస్, కె. నారాయణ, నర్సింహా, మొండి సాయి, ఎండి.అన్వర్, చందు, బి. నర్సింహా, ఎం.సురేష్, రమేష్, రాజు ముదిరాజ్, రాజు, బి. నరేష్, బి. సాయి, కె.నాగ భూషణం, క్రిష్ణ, నాయకులు సాజిద్, ప్రశాంత్, సత్యనారాయణ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్- ఉప సర్పంచ్



**వాస్తవ తెలంగాణ న్యూస్/** పుల్కల్ మండలం ఇసోజిపేట గ్రామంలో బుధవారం ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆ గ్రామ సర్పంచ్ విజేందర్ రెడ్డి మరియు ఉప సర్పంచ్ రవికుమార్ లు ప్రారంభించారు సర్పంచ్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని విజేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఉప సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. రైతులు ఎవరు కూడా ప్రైవేటు మిల్లర్ల దగ్గరకు వెళ్లి మోసపోకూడదని ఆయన చెప్పారు .ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్మాలని రైతులకు విజ్ఞప్తి చేశారు అంతేకాకుండా ఐ.కె.పి . మరియు డీ.సీ.ఎం.ఎస్.ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు అమ్మితే క్వింటాల్కు 500 రూపాయల బోనస్ వస్తుందని ఆయన తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా గ్రామంలో రెండు సెంటర్లు ప్రారంభించామని ఇలాంటప్పుడు ప్రతి రైతు కేంద్రాల వద్దనే విక్రయించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఎం. చంద్రశేఖర్గారు. వార్డు సభ్యులు బేగరీ నరేంద్ర .నీరుడు జనార్ధన్. వి.వో లీడర్స్ సంతోష వి.ఓ.ఏ భవాని.మాజీఎం.పీ.టీ.సీ నాయకుని రవికుమార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మున్నూరి మాణిక్యం. ఉపాధ్యక్షులు శివ నల్ల గణపతి. బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నారాయణరెడ్డి ఉపాధ్యక్షుడు యాదిరెడ్డి. తలారి యాదగిరి. సుఖేందర్ రెడ్డి .చర్ల నారాయణరెడ్డి.అక్బర్. రామ్ రెడ్డి సుభాష్ రెడ్డి శ్రీశైలం గౌడ్ పాప గౌడ్ సుధాకర్ బుచ్చయ్య షాన్ పాషా నరసింహారెడ్డి లక్ష్మయ్య గంగారెడ్డి విట్టల్ భూమయ్య లు పాల్గొన్నారు

# ఎన్.ఎన్ క్రికెట్ జోన్ ను ప్రారంభించిన భరత సింహారెడ్డి





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్(కుత్బుల్లాపూర్ డివిజన్)పరిధి కుత్బుల్లాపూర్ గ్రామం గవర్నమెంట్ స్కూల్ వద్ద నవీన్, శంకర్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్.ఎన్ క్రికెట్ జోన్ లో బౌలింగ్ మెషిన్ మరియు యువత కొరకు బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి క్రికెట్ జోన్ ని ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ ఆడడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మంచిదని అదేవిధంగా మనిషికి ప్రశాంతత కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,శ్యామ్,నరసింహ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును పరిశీలించిన అదనపులి కలెక్టర్ పాండు





**చౌటకూర్//వస్తావా తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి మే 06** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ పాండు ఆదేశించారు. బుధవారం పుల్కల్ మండలంలోని పుల్కల్, గొంగ్లూరు గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి, కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తూకం విధానం, రికార్డు నిర్వహణ, తేమ శాతం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ధాన్యాన్ని అమ్ముకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు తగిన మద్దతు ధర ప్రకారం చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం రవాణాకు సంబంధించి జాప్యం జరగకుండా ట్రాన్స్ పోర్టు వాహనాలను పెంచాలని సూచించారు. కేంద్రాల్లో తాగునీరు, నీడ, కూర్చునే సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని, రైతులు ఎక్కువ సేపు వేచి ఉండకుండా వేగవంతంగా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. పలువురు రైతులతో మాట్లాడిన అడిషనల్ కలెక్టర్, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ కృష్ణ తదితరులు ఉన్నారు.

# మెదక్ కేర్ హాస్పిటల్ సీజు చేసి కేసు నమోదు చేయాలి సిపిఎం పార్టీ డిమాండ్




**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి** నవజాత శిశువును విక్రయం చేసిన కేర్ హాస్పిటల్ పై కేసు నమోదు చేసి,హాస్పిటల్ ను సీజ్ చేయాలని సీపీఎం జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా A O యూనిస్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి, కార్యదర్శి వర్గ సభ్యులు కె నర్సమ్మ ఏ, మల్లేశం మాట్లాడుతూ శిశువును విక్రయం చేసిన కేర్ ఆసుపత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేసి, హాస్పిటల్ను సీజ్ చేయాలని మెదక్ పట్టణంలోని కేర్ హాస్పిటల్లో పుట్టిన శిశువు మృతి చెందిందని తల్లిదండ్రులను మోసం చేసి శిశువును విక్రయం చేసిన కేర్ ఆసుపత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేసి, హాస్పిటల్ను సీజ్ చేయాలని సిపిఎం మెదక్ జిల్లా కమిటీ కోరుతుందన్నారు. గత నెల 12వ తేదీన పాపన్నపేట మండలం లక్ష్మినగర్ కు చెందిన నస్రా ఫాతిమా డెలివరీ కోసం మెదక్ పట్టణంలోని కేర్ హాస్పిటల్లో అడ్మిట్ అయ్యారు.డెలివరీ వెళ్లిన శిశువు తల్లిదండ్రులకు పుట్టిన శిశువు మరణించిందని చెప్పి కోసం చేయడం జరిగింది. శిశువులను విక్రయించడం దీచీూ సెక్షన్ 370, 372, 373 మరియు జువెనైల్ జస్టిస్ యాక్ట్ 2015 లోని సెక్షన్ 80, 81 ప్రకారం తీవ్రమైన నేరమని తెలిసినప్పటికీ హాస్పిటల్ యాజమాన్యం శిశువు విక్రయానికి ప్రోత్సాహించడం జరిగింది.ఈ నేరానికి పాల్పడిన వారిపై మరియు ప్రోత్సహించిన హాస్పిటల్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం కోరుతుందన్నారు.జిల్లాలో శిశువులను అక్రమంగా విక్రయిస్తున్న ముఠాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక నిఘా పెంచాలని సిపిఎం వారు అన్నారు. మెదక్ పట్టణంతో పాటు నర్సాపూర్, తుప్రాన్, చేగుంట, రామాయంపేట, పెద్దశంకరం పేట ప్రాంతాల్లో ఉన్న ప్రయివేట్ హాస్పిటల్లై ప్రభుత్వం పర్యవేక్షణ పెంచాలని,జిల్లాలో జరుగుతున్న శిశువు విక్రయాలపై సమగ్ర విచారణ జరపాలని సిపిఎం మెదక్ జిల్లా కమిటీ కోరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు జె సంతోష్ పాల్గొన్నారు.

# వెనుక నుంచి ఢీకొట్టిన కారు నలుగురికితీవ్ర గాయాలు










**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి మే 06** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని శివంపేట్ చార్మినార్ బేవార్స్ ఫ్యాక్టరీ సమీపంలో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు డ్రైవర్ అతివేగంగా నడుపుతూ నియంత్రణ కోల్పోవడంతో ముందుగా వెళ్తున్న బైక్‌ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే NHAI అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించింది. వారిలో ఇద్దరు బైక్‌పై ప్రయాణిస్తున్న బాధితులను సంగారెడ్డి లోని బాలాజీ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, మరో ఇద్దరిని స్థానికులు వ్యక్తిగత వాహనంలో ఆసుపత్రికి తీసుకెళ్లారు. సంఘటన స్థలానికి RPV బృందం చేరుకుని భద్రతా చర్యలు చేపట్టి, దెబ్బతిన్న వాహనాలను NHAI క్రేన్ సహాయంతో రహదారి పక్కకు తరలించారు. ఈ ప్రమాదంతో రహదారిపై ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడలేదు. ప్రాజెక్టు ఆస్తికి కూడా ఎటువంటి నష్టం కలగలేదు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కారు డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. గాయపడిన వారిలో అందోల్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన ప్రభాకర్ (48), అతని భార్య మహేశ్వరి (40) ఉన్నారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో పి.రాజ్యలక్ష్మి దేవికి పీహెచ్.డీ



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** జీవక్రియ రుగ్మతల నిర్వహణలో గట్ మైక్రోబయోటా యొక్క చికిత్సా సామర్థ్యంపై పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని పి.రాజ్యలక్ష్మీ దేవిని డాక్టరేట్ వరించింది. 'ఎలుకలలో స్థూలకాయం, మధుమేహ చికిత్స కోసం ప్రోబయోటిక్స్ తో కలిపి స్వల్ప-శృంఖల కొవ్వు ఆమ్లాలు (షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ లేదా ఎస్సీఎఫ్ఏలు) పోషించే పాత్ర' అనే శీర్షికతో ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అధ్యాపకుడు డాక్టర్ ఎం.విన్యాస్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఊబకాయం, టైప్ ×× మధుమేహాన్ని పరిష్కరించడంలో ఎస్సీఎఫ్ఏలు, ప్రోబయోటిక్స్ యొక్క ఆశాజనకమైన పాత్రను ఈ అధ్యయనం దృష్టి సారించినట్టు తెలియజేశారు. స్థిరపడిన ప్రయోగాత్మక నమూనాలను ఉపయోగించి, ఈ పరిశోధన శరీర బరువు, లిపిడ్ ప్రొఫైల్, ఇన్సులిన్ సెన్సిటివిటీ, గ్లైసెమిక్ నియంత్రణతో సహా కీలక జీవక్రియ పారామితులను మిశ్రమ చికిత్స గణనీయంగా మెరుగుపరిచిందని నిరూపించిందన్నారు. హిస్టోలాజికల్ పరిశోధనలు కాలేయం, ప్యాంక్రియాటిక్ కణజాలాలలో మెరుగుదలలను మరింతగా నిర్ధారించాయని తెలిపారు. ముఖ్యంగా, అధ్యయనం చేసిన ఎస్సీఎఫ్ఏలో ఒకటైన బ్యూటిరేట్, అత్యుత్తమ యాంటీడయాబెటిక్ కార్యాచరణను ప్రదర్శించిందన్నారు. మాలిక్యులర్ డాకింగ్ విశ్లేషణలో, ఇది లెప్టిన్, ఇన్సులిన్ రిసెప్టర్లు, న్యూరోపెప్టైడ్ వై రిసెప్టర్ల వంటి కీలక జీవక్రియ నియంత్రకాలతో బలంగా సంకర్షణ చెందుతుందని వెల్లడైనట్టు తెలియజేశారు. ఇది జీవక్రియ సంకేత మార్గాలలో దీని పాత్రను ప్రస్ఫుటీకరిస్తోందన్నారు. ఈ పరిశోధనల ప్రకారం, ఎస్సీఎఫ్ఏలు, ముఖ్యంగా ప్రోబయోటిక్స్ తో కలిపి వాడినప్పుడు, ఊబకాయం, ఇన్సులిన్ నిరోధకత, సంబంధిత జీవక్రియ రుగ్మతలను నివారించడానికి, నిర్వహించడానికి చికిత్సా ఏజెంట్లుగా గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని సూచిస్తున్నట్టు వెల్లడించారు. డాక్టర్ రాజ్యలక్ష్మీ దేవి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్‌గా బసవరాజ్ శ్రీనివాస్ నియామకం పట్ల హర్షం

## గోగులపాటి కృష్ణమోహన్ అభినందనలు





**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ (టి బి ఎస్ పి) చైర్మన్‌గా ప్రముఖ సంఘ సేవకులు, తెలంగాణ బ్రాహ్మణ సంఘాల ఆశాకిరణం, బ్రాహ్మిణ్స్ ఆర్గనైజేషన్స్ ఫర్ సోషల్ సర్వీస్ (దీూూా) చీఫ్ కోఆర్డినేటర్ బసవరాజ్ శ్రీనివాస్ ని నియమించడం ఎన్నుకోవడం సీనియర్ జర్నలిస్ట్, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్రాహ్మణ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తూ సేవా కార్యక్రమాలలో ముందుండే వ్యక్తిగా బసవరాజ్ శ్రీనివాస్ గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన బి ఎస్ ఎస్ ఎఫ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరో అభిమానులను చూరగొన్నారని తెలిపారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న ఆయన నాయకత్వంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా నిరుపేద బ్రాహ్మణ కుటుంబాలకు మరింత మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, ఇప్పటికైనా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమపరిషత్‌కు చైర్మన్ గా నియమించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సామాజిక సేవా దృక్పథంతో పనిచేస్తున్న శ్రీనివాస్ బ్రాహ్మణ సమాజానికి ఆశాకిరణంగా నిలుస్తారని, ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారని గోగులపాటి కృష్ణమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా బసవరాజ్ శ్రీనివాస్ కి హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేస్తూ, ఆయన మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# అమ్మానాన్నల స్మృతిలో ప్రజా సేవ నీలం మధు ముదిరాజ్





**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** చిట్కుల్‌లో ఘనంగా నీలం రాధ-నిర్మల్ వర్ధంతి వేడుకలు. కన్నవారు చూపిన సేవా మార్గంలో నడుస్తూ, వారి జ్ఞాపకాలను ప్రజల గుండెల్లో సజీవంగా ఉండేలా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. కరోనా ఆపత్కాలంలో ఒక్కరోజు వ్యవధిలో మరణించిన తన తల్లిదండ్రులు స్వర్గీయ నీలం రాధ, నిర్మల్ 5వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం చిట్కుల్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ తన తల్లిదండ్రుల కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి భావోద్వేగంతో నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులు నేర్పిన క్రమశిక్షణ, నలుగురికి సాయం చేయాలనే తపనే నేడు తనను ప్రజా క్షేత్రంలో నిలబెట్టాయని గుర్తు చేసుకున్నారు. పదవులు ఉన్నా లేకున్నా, సామాన్యుడి కష్టాల్లో తోడుండటమే తల్లిదండ్రులకు తాను ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన స్పష్టం చేశారు. తన తల్లిదండ్రుల స్మారకార్థం నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానిక ప్రజలు, నీలం అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో నీలం మధు ముదిరాజ్ కుటుంబం ముందుంటుందని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీలం మధు కుటుంబ సభ్యులతోపాటు ఆయన అభిమానులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన అకాడమీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తుమ్మల రుష్వంత్ రెడ్డి



**అమీన్ పూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** బీరంగూడ డివిజన్ పరిధిలోని జయలక్ష్మి నగర్ కాలనీలో మాజీ కౌన్సిలర్ బోయిని బాలమణి బాలరాజు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన తైక్వాండో అకాడమీని ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమీన్ పూర్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తుమ్మల రుష్వంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో అకాడమీ మాస్టర్ హేమంత్, బోయిని సందీప్, సుశాంత్ రెడ్డి, సతీష్ రెడ్డి, అకాడమి నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# మే 10 న తెలంగాణ కు నరేంద్ర మోదీ సభను

## విజయవంతం చేద్దాం - శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** మే 10 న తెలంగాణ కు నరేంద్ర మోదీ విచ్చేయుచున్న సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభకు విచ్చేయుచున్న సందర్భంగా నియోజవర్గాలలో ముందస్తు బైక్ ర్యాలీలు చేపట్టి సభను విజయవంతం చేసేందుకు బి.జె.వై.యం డివిజన్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు ఉదయం తార నగర తుల్జా భవాని టెంపుల్ దగ్గర నుండి మియాపూర్ బొల్లారం చౌరస్తా వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి ప్రజలందరిని మోడీ సభకు హాజరయ్యే విధంగా యువమోర్చా నాయకులు నాయకులు చొరవ చూపాలని కోరారు తెలంగాణ అభివృద్ధి కోసం బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒకటి, రెండు కాదు ఏకంగా రూ. 7,823 కోట్ల ప్రాజెక్టులను మన మోదీ గారు ప్రారంభిం చనున్నారని, తెలంగాణ అభివృద్ధి కోసం వస్తున్న మన గౌరవ ప్రధాని మోదీ గారికి ఘన స్వాగతం పలుకుదామని, మే 10వ తేదీన సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న మన ప్రధాని మోదీ బహిరంగ సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ప్రతి డివిజన్, కాలనీ, బూత్ల నుండి యువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చేలా ప్రయత్నించాలని దిశా నిర్దేశం చేశారు, అలాగే రేపు జరగబోయే బైక్ ర్యాలీ లను విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, వసంత్ యాదవ్ చంద్రమౌళి ,అర్జున్ ,మల్లేష్ గౌడ్, సామ్రాట్ గౌడ్, సందీప్, మాన్యం యాదవ్,బంటి, కరణ్ గౌడ్, మొదలగువారు పాల్గొన్నారు.

# బొల్లారం డివిజన్ లో పర్యటించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి




**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** పటాన్ చెరు నియోజకవర్గం బొల్లారం జిహెచ్ఎంసి డివిజన్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి జిహెచ్ఎంసి ఉన్నతాధికారులను బొల్లారంలో జిహెచ్ఎంసి డివిజన్ లో పర్యటించి అక్కడ ఉన్న సమస్యలను గుర్తించి వాటిని తొందరగా పరిష్కరించాలని అధికారులకు సూచనలు ఇచ్చిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి. గత కొన్ని రోజుల నుండి పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోగల ప్రతి ఒక్క జిహెచ్ఎంసి డివిజన్లలో అధికారులను వెంబడి పెట్టుకొని ఉదయాన్నే బస్తీలలోకి వెళ్లి సమస్యలను గుర్తించి అధికారులకు వెంబడే వీటిని పరిష్కరించాలని జిహెచ్ఎంసి ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లారం డివిజన్ అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి బిజెపి నాయకులు రాజు ముదిరాజ్ బొల్లారం శ్రీధర్ నాయకులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

